శ్రీమన్నారాయణ శతకము

13054

శ్రీ శర్వేశాయ నమోనమః

ఆదినారాయణశతకము

ఇది

శ్రీ [illegible]దాంధ్ర మాఘపురాణనిర్మాణధురీణ

శ్రీ [illegible]నారాయణ చరణారవిందపారాయణపారీణ

అబ్బరాజు శేషాచలామాత్యమణి

ప్రణీతము

తత్పుత్ర

హనుమంతరాయశర్మ పాకయాజి పరిశ[illegible]

[illegible] జోనవూడి పార్థసారథిగారి

[illegible]మ్యముతో

[illegible]

శ్రీ సర్వేశాయ నమోనమః

ఆదినారాయణశతకము.

ఇది

శ్రీమదాంధ్ర మాఘపురాణనిర్మాణధురీణ
శ్రీమన్నారాయణ చరణారవింద పారాయణపారీణ

అబ్బరాజు శేషాచలామాత్యమణి

ప్రణీతము.

తత్పుత్ర

హనుమంతరాయశర్మ పాకయాజి పరిశోధితము.

బ్రహ్మశ్రీ దోనెపూడి పార్థసారథిగారి ద్రవ్యసాహాయ్యముతో

బెజవాడ

ఆంధ్రగ్రంథాలయ ముద్రాలయమున
క. కోదండరామశర్మగారిచే ముద్రితము.

౧౯౩౪

 [వెల రు 0—1—0.

విజ్ఞప్తి

ఈ శతకమును మాతండ్రిగారు 28 సంవత్సరములకు పూర్వము రచించి యుండిరి. భక్తిరసపూరితము లగు పూర్వకవి విరచిత శతకముల కెందును దీసి పోదనితోచి, దీనిని ముద్రింపింతమని నే నెన్నియోమారులు ప్రయత్నించితిని గాని తాత్కాలిక ద్రవ్యాభావముచేత నైననేమి, ఇతరాంతరాయములవలన నేమి యిప్పటివరకు దీనిని ముద్రింపఁజేయఁజాలక పోయితిని. కాని, యొక నాఁడు బ్రహ్మశ్రీ దోనేపూడి పార్థసారథిగా రీశతకము వ్రాతప్రతిని జూచుట తటస్థించినది. దీనిఁ జదివినంతనే ముద్రింపించి, లోకమునకిద్దాని జదువనవకాశముఁ గల్పింతమని వారి కవ్యాజప్రేమ జనించి, ముద్రణమునకగువ్యయమును నా కొసంగి, ముద్రణ మందుభాగ్యమును గల్పించి, నాకృతజ్ఞతకుఁ బాత్రులైరి. వీరికి భగవంతుఁడు పుత్రపౌత్రలాభంబును నాయురారోగ్యైశ్వర్యంబులను నితోధికముగా నొసంగి రక్షించుగాకయని కోరుచున్నాను.

గ్రంథప్రాశస్త్యముఁగూర్చి నే ముచ్చటించుట చదువఁబోవువారలకుఁ గూరలరుచి తెలిపినట్లని యెంచి పాఠకమహాశయులకే దాని వదలితిని.

రేపల్లె,
25-10-34.

ఇట్లు విద్వద్విధేయుఁడు,
అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి.

శ్రీ కృష్ణాయ నమః.

ఆదినారాయణశతకము.

శార్దూల మత్తేభ వృత్తములు.

—* శేషాచలకవీయము *—

వాణీశభవాదిసన్నుత! రమా ♦ చిత్తేశ! మునీంద్రసం
సేవాంఘ్రిద్వయ! భాస్కరేందునయనా! ♦ చిద్రూప! భక్తప్రియా!
భావాతీత! సురేంద్రవందిత! మహా ♦ బ్రహ్మాండభాండోదరా!
వేవేగం గరుణింప నాదెసకు రా ♦ వే! యాదినారాయణా! ౧

శ్రీవిఘ్నేశుని పాదపద్మయుగము ♦ న్సేవించి, త్రైమూర్తులన్
భావంబందున నిల్పి, వాణిసతులం ♦ బ్రార్థించి, వ్యాసాదులం
బ్రోవంజాలిన నిన్ను నాదుమదినుఁ ♦ బ్రాంగ న్నుతుల్ సేయుచున్
శ్రీవిశ్వేశ రచింతుఁ బద్యములు తం ♦ డ్రీ! యాదినారాయణా!

లోకాతీతజ! గత్త్రయైకభరణా! ♦ లోకేశ! విశ్వంభరా!
కాకుత్స్థాన్వయవార్ధిపూర్ణిమశశీ! ♦ కౌసల్యగర్భోదయా!
సాకేతాధిప! జానకీరమణ! సా ♦ క్షాత్కారముం జూపవే
రాకాచంద్రముఖారవింద! రఘువీ ♦ రా! యాదినారాయణా!

నీవాఁడన్ శరణంబు వేఁడితి మది ♦ న్నిక్కంబుగా నమ్మితిం,
గావంగాఁ దగు నీవుబంటుకరణిం ♦ గారుణ్యపాథోనిధీ!
సేవం గోరుచునుండు నన్ను నిఁక నీ ♦ చిత్తంబులో నేమిగా
దేవాధీశ! తలంచితో పలుకరా ♦ దే? యాదినారాయణా! ౪

జగముల్ నీట మునింగి సప్తజలధుల్ ♦ సంధించి యేకార్ణవం
బగు వేళం జతురాననుండు నిదురం ♦ బ్రాపింప బ్రహ్మాండముం
దగం బోషింపం దలంచి గర్భమునం ద♦ద్బ్రహ్మాండముల్ నిల్పియే
పగిదిం గాచితి విష్టపత్రయము దే♦వా! యాదినారాయణా! ౫

కరి నీటన్ గ్రహబాధ కోడి నిను సు♦జ్ఞానంబుతోం బిల్వంగా
సిరితో నద్దెస కేగుదెంచి మకరిన్ ♦ శిక్షించి వేవేగం ద
త్కరి రక్షించిన భక్తవత్సల! హరీ! ♦ కంజాతపత్రేక్షణా!
సరి నీ కెవ్వరు పోల్చిచూడంగ రమే♦శా! యాదినారాయణా!

ధనదారాసుతబంధుమిత్రభటులం ♦ దథ్యంబుగా నమ్మి యీ
మనుజుల్ తత్పరిరక్ష సేయుచు నినుం ♦ బాటించి వర్ణింపకే
యానయంబుం గృహమేధులై తిరిగి వా♦రంత్యంబునం గాలుచే
తనుం బెందుర్గతిం ద్రోయనయ్యెదరు కా♦దా? యాదినారాయణా!

నీనామాక్షరమంత్రరాజము మది♦న్నిత్యంబు వర్తించినన్
నానాజన్మకృతాఘముల్ వదలి స♦న్మార్గంబున న్ముక్తికిన్
మానాథా! యరుదెంతురందు బుధు;లా♦మంత్రంబు నేభక్తితో
ధ్యానంబుం బొనరింతుం బ్రోవంగదవ♦య్యా యాదినారాయణా!

అతిఘోరంబగు పాపకర్మముల నే♦నశ్రాంతముం జేయుచున్
సతతంబుం బ్రమదాదిమోహమున సం♦సారాంధకూపంబునన్
ధృతిమై రాజసతామసంబుల మదో♦ద్రేకుండనై చిక్కితిన్
వెతలం బెట్టక నీదు సత్పదము నీవే ♦ యాదినారాయణా! ౯

సిరియుం బంటవలంతియుం గొలకుల ♦ న్సేవింప, దిక్పాలకుల్
పరివేష్టింప, సనందనాదిమునులుం ♦ బ్రార్థింప, నీమూర్తి భూ
సురులు న్వేదవిధి న్నుతింపఁ, గుజన♦క్షోభంబు సత్యాత్మక
స్థిరతోషంబు వహింపఁ గ్రాలుగుణవా♦ర్ధీ! యాదినారాయణా!

ఆశాపాశముచేతఁ గట్టువడి నే ♦ నంధత్వముం బొంది, హృ
త్కోశంబందు భవత్కథల్ దలఁప కెం♦తో బుద్ధిమాంద్యుండనై
లేశంబైన స్వధర్మవర్తనల నో♦లిం బోవఁగాలేక నే
నీశా! కాలముపుచ్చితిన్ మనుప రా♦వే! యాదినారాయణా!

పరదారాగమనాభిలాష మదికిం ♦ బ్రాపింపఁగా, నంతటం
బరవిత్తం బభివృద్ధికై యనృతముం ♦ బాటించి, కల్మారుత
ద్వారున న్నిక్కపు లంచు గల్లలను సం♦భాషించుచుం దుష్టుఁడై
నరకప్రాప్తుఁడుగాక సద్గతికిఁ బో♦నా? యాదినారాయణా! ౧౦

ఎన్నెన్నో ఖలజన్మముల్ గడచి నా ♦ కీమర్త్యజన్మంబు బొగిన్
సన్నాహంబునఁ గల్గెనో యనుచు లో♦ సందేహ మేతెంచు, నీ
కన్న న్వేరొకదైవముం గనెదె స♦త్కారుణ్యముం జూపి మా
యన్నా! నీపదమందుఁ జేర్పఁగదవ♦య్యా! యాదినారాయణా!

స్వకులాచారము మాని హీనకులసే♦వల్ సేయుచున్ వారిచే
నకలంకస్థితి ద్రవ్యముం గొనుచు న♦త్యాసక్తిఁ బెంపొందఁ బు
త్రకులం బంధుకళత్రపోషణలచే♦త న్మించువా రాదటన్
వికలంబై చెడిపోదు రేలుటకు రా♦వే! యాదినారాయణా!

పక్షపాతము లేక యెల్లపుడు స♦ర్వప్రాణిసంఘంబులన్
రక్షింపంగలవేల్పు వీవ యితరుల్ ♦ రక్షింపఁగా నేర్తురే
యక్షీణం బగుముక్తిఁ గోరి మది ని♦న్నాశించితిన్ దేవ! నీ
దాక్షిణ్యంబును జూపవేల దయలే♦దా? యాదినారాయణా!

అరిషడ్వర్గములం జయించుట కశ♦క్యంబై మహాఘోరదు
స్తరసంసారసముద్రముం జొరి కళ♦త్రభ్రాతృపుత్రాదులన్
శరజాలంబులచేతఁ జిక్కి వెడల♦న్సామర్థ్యమే లేక నీ
వరపాదాబ్జముఁ జేరినాఁడఁ గను, దే♦వా! యాదినారాయణా!

దితిసంతానము విష్టపత్రయమును నా♦క్రమించి పీడింప ది
క్కృతులు న్యాకృతి వేదమంత్రములు, నిన్ ♦ బ్రార్థింపఁ గౌసల్యకు
న్సుతుఁడంచున్ జనియించి దానవుల మే♦ల్చించి నసత్క్రిమై
వెతలం దీరిచి ప్రోచినట్టిదొర వీ♦వే యాదినారాయణా! ౧౭

అరవిందంబులకంటెఁ గోమలములై♦ యందంబులై యొప్పు నీ
చరణంబుల్, తులసీదళంబులను బూ♦జల్ సేయుమర్త్యుండు నీ
ధరపై నెక్కడ జన్మ మొందక మహా♦ధన్యుండుఁ బుణ్యుండు నై
పరమం బైనభవత్పదంబు గను దే♦వా! యాదినారాయణా!

మును నిన్ గొల్చిననారదాదిమును లీ ♦ ముల్లోకముల్ దిర్గుచున్
ఘనతం జెందినటుల్ పురాణముల నా♦కర్ణించి కౌతూహలం
బున నాకోర్కియు నట్లు సిద్ధియగునా? ♦భూమీశ్వరా! యంటి నా
మనవిం జేకొనుమయ్య! మేరుగిరిధా♦మా! యాదినారాయణా!

భూనాథా! యొకవిన్నపంబు గల దీ♦భూలోకమం దంతటన్
నానాజన్మల కర్మలం గెడప వి♦జ్ఞానంపు దివ్యౌషధం
బౌ నారాయణమంత్రరాజ, మిలఁ జె♦న్నారంగ నీమానవుల్
దానిం గాంచరు నీదుమాయ యిది కా♦దా? యాదినారాయణా!

హల ధ్వజాంకుశ శంఖ చక్ర శుభ రే♦ఖాలంకృతంబై మహో
జ్జ్వల మౌ త్వత్పదపద్మసేవ యను నా♦వం జేసి నే దానిచేఁ
గలుషంబైన భవాబ్ధి దాటుటకునై ♦ కాంక్షించి నీభక్తిమై
నెలమి న్నిల్పితి మోక్షమిచ్చుటకురా♦వే! యాదినారాయణా!

హరి! విశ్వంభర! చక్రపాణి! మధుకం♦సారాతి! శ్రీకృష్ణ! శ్రీ
ధర! భద్రాత్మక! ముకుంద! వామన! సురా♦ధ్యక్షా! రమానాథ! సుర
వరసుందరస్మితవక్త్రపద్మ! వరదా! ♦ దామోదరా! విష్ణు! మం
దరభూభృద్ధర! నీలదేహ! యదునా♦థా! యాదినారాయణా!

భవముం దోషము రూపకర్మములచేఁ ♦ బాటొందు నీదేహికిన్
భువియందున్ ఖలజన్మ లెన్ని చనెనో ♦ భూనాథ! యు, న్నింక నే
భవముల్ నాకు లభించునో తెలియ దీ♦భ్రాంతిం దగంగోసి త
ద్భవదోషంబులడంపుమా కృపను దే♦వా! యాదినారాయణా!

కలుషారణ్యకుఠార! పామరజనుల్ ♦ కారుణ్య మేపారఁగాఁ
గలహంబే పనిగా నటింపుచు, మహా♦కామాంధకారంబుచే
వలలోఁ జిక్కినపక్షిమాడ్కి నతిగా ♦ వాపోవుచుం గాని మీ
లలితంబౌ పదపద్మముల్ దలఁపరే♦లా? యాదినారాయణా!

కామక్రోధము లూడ్చి శుద్ధతనువై ◆ కళ్యాణమైయున్న ని
న్నేమార్గ భజియించుమానవుఁడు న◆వ్రీడాపరుండై సదా
ధూమాగ్నిక్రియ నుండునేని కడు ని◆ర్ధూతాఘుఁడై యంత నీ
ధామంబున్ గనువంత బాసియదు చం◆ద్రా! యాదినారాయణా!

తనమే నొక్కడుపాముచే నోటఁబడం ద◆ద్ద్వారంబునందుండి యీా
గను మ్రింగఁ గమకించుకప్పవగిదిం ◆ గాలాహిచేఁ జిక్కి వే
చనునాయుష్యము పా◆టొకింత దెలియం◆ జాలంగలేకే దురా
శను వర్తించెద రీజనుల్ జగదధీ◆శా! యాదినారాయణా! ౨౬

ధనవిద్యాబలశౌర్యసంపదలచే◆తం గర్వదుర్వారుఁడై
యనయంబున్ బరనిందనాత్మనుతులం◆ బ్రావీణ్యుఁడై యంతేఁ బో
కను స్వభ్రాతృలబంధువర్గము నెడం ◆ గారుణ్యముం డప్పఁ జూ
చిన కాఠిన్యుఁడు కూలఁడయ్యె! గుణభా◆సీ యాదినారాయణా!

మనమున్ వాక్కునఁ గర్మమొక్కటిగనై ◆ మాన్యుండనం జెల్లు స
జ్జను డిందందు సుకీర్తిసిం బడయుఁ గాఁ◆జాలున్, జగంబందు దు
ర్జనుఁ డామూఁటిని మూఁడుమార్గముల సం◆స్థాపించి తాలోకనిం
దనుఁ బొందుం దుది దుర్గతింమునుఁగుఁ గా◆దా? యాదినారాయణా!

ధనభూకాంక్షల నీతిఁ బోవిడిచి త◆ద్దాయాదవర్గంబు మీఁ
దను గౌటిల్యమనస్కుఁడై ప్రబలి గా◆ధ ల్వెక్కు గల్పించి చం
పను యత్నించిన ధార్తరాష్ట్రుఁడును ని◆ర్వంశంబునై పోయె నే
మనుజుండైనఁ జెడుండె యట్లుచన రా◆మా! యాదినారాయణా!

జితకామాతురవృత్తిచేఁ దగిలి ని ♦ న్సేవింప నిష్పాపుఁడై
గతి నీవే యని రేయునుం బవలు నీ ♦ కళ్యాణసంకీర్తనల్
సతతంబుం గలపోయుసజ్జనుఁడు సు ♦ జ్ఞానంబునుం బొంది యం
చితకీర్తిం గనుఁ గస్తి బాసి గుణభా ♦ సీ! యాదినారాయణా!

అకలంకం బయినట్టినీదుచరితం ♦ బశ్రాంతమున్ జిహ్వయం
దకలంకస్థితిఁ జేర్చి మానవుఁడు ని ♦ న్నర్చింప దోషావళుల్
వికలంబై చెడి యంత్యకాలమున కో ♦ విశ్వేశ! విశ్వాత్మ! నీ
ప్రకటంబైన పదంబుఁ జేరుఁగద దే ♦ వా! యాదినారాయణా!

యావజ్జీవము దేహసౌఖ్యమునకై ♦ యత్నించువారై భవ
త్సేవం జేయుట మాని లోభరతులై ♦ చీకాకునుం బొంది యో
దేవా! దుర్వ్యసనంబులం బడుదు రిం ♦ తే, కాని యీమానవుల్
నీవే మూల మటంచుఁ గొల్వ రిలఁ దం ♦ డ్రీ! యాదినారాయణా!

ధర నీనామముఁ జింత మానవుల కా ♦ ధారంబునై యుండ నే
మరకుండం బఠియింప కద్ది, యెపుడు ♦ న్మాత్సర్యసంపూర్ణులై
పరులుం దా మనువాదభేదమున సం ♦ బద్ధాత్ములై యాశచేఁ
బరముం గానరు దుర్గతి న్మునిఁగి దే ♦ వా! యాదినారాయణా!

కలిదోషం బనువ్యాధిబాధఁ గని నీ ♦ కళ్యాణచారిత్ర మీ
యిలపై దివ్యమహౌషధక్రియయ కా ♦ ఇంపార సద్దానిఁ దా
మలవాటించుక సేయబోవక మనో ♦ వ్యాసంగముం జెంది క
ల్లలతోఁ బ్రొద్దులుపుచ్చుఁ జూచెదర దే ♦ లా? యాదినారాయణా!

త్రిజగంబుల్ గలిగింప జెంప నణఁపన్ దేవేశ! యొక్కండవై
యజవిష్ణీశ్వరనామభేదముల నత్యానందమై యొప్పు నీ
సజలాంభోజ్జ్వలనీలమూర్తి నయనాబ్జస్థాయిగాఁ జూపు మో
గజరక్షాపరతంత్ర! ఫుల్లకమలాక్షా! యాదినారాయణా! ౩౫

పారావారగభీర! భీరుజనతాపధ్వంస! వేదాంతసం
చారా! మానిజనానుమోదహృదయా! సంగ్రామభీమా! శుభా
కారా! దీనజనార్తికల్పక! రమాకాంతామనోహారకా!
రారా పిల్చినఁ బల్కవేల? యదువీరా! యాదినారాయణా!

పలుమారు ల్నినుఁ జూచు వేడుక మదిం బ్రార్థింప నీమూర్తి నా
కలలోనైన నొకప్పుడైన నెదుటం గల్పింప వే స్వామి నిం
దెలియంజాలక విన్నవించెదను నీ దివ్యప్రకాశంబు నే
వలనంగాంతు నెఱుంగఁ బల్కుమిఁక దేవా! యాదినారాయణా!

సదయుండైన మహాత్ముఁ డీతఁ డని నిన్నుం దేహభావంబు నే
వదలంజాలక యేకచిత్తమున, నిన్ స్వర్ణింపఁగా నన్ను నీ
వదయుం జూచెద విద్ది నావలనఁ బెంపౌ పాపమో లేక నీ
హృదయంబేయిటువంటిదో తెలియఁదం డ్రీ యాదినారాయణా!

జూదం బాదిగ సప్తదుర్వ్యసనసంక్షోభంబునం దుర్గతిం
బాదం బొందునె కాని పుణ్యుఁ డగునా? పద్మాక్షు! శ్రీవత్స! నీ
పాదాంభోరుహచింత నేచ్చమదిలోఁ బ్రాపించిరన్ నుంత యేన్
బాదంబొందక పుణ్యుఁడౌగద! మహీపా! యాదినారాయణా!

అమరాధీశ్వరుఁ డొక్కనాఁడల సుధ◆ర్మాసీనుఁడై దేవతా
పరిమదానీకవినోదముం దగులుట ◆ న్వాచస్పతిం జిత్తవి
భ్రమచేఁ జూడక స్వర్గభోగములకున్ ◆ స్ఫ్రిష్టించి నీనామన
ర్మముఁదాల్పన్ సురసేవ్యుఁడా యెఁగదరా◆ మాయాదినారా॥

నిగమంబుల్ గొని సోమకాసురుఁడు ము◆న్నీటం జొరన్ వానిఁ గై
మగమీనాన్నై చరియించి తజ్జలధిలో, ◆ మాత్సర్యసంపూర్ణచి
త్తగతుండైన సురారిఖల్లజు వెసం ◆ దండించి మర్దించి త
న్నిగమస్తోమము బ్రహ్మచేత నిడు తం◆డ్రీ! యాదినారాయణా!

మును వేల్పుల్ తొలివేల్పులెల్ల రమృతం◆బుం గోరి యాపాలవె
ల్లిని ద్రచ్చం బెనుమందరాద్రి మునుఁగన్ ◆ లేఖర్షభుం డాదిగా
ఘనగీర్వాణులు వేడ గచ్ఛపమవై ◆ గ్రావంబు నీవీఁపుతోఁ
టను బోఁ దాలిచి కాచినట్టి మొనగాఁ◆డా! యాదినారాయణా!

అవనిం జాపగఁ జుట్టి చేఁగొని హిర◆ణ్యాక్షుండు పాథోనిధిం
జవమున్ దిట్టతనంబు పెంపు గదురన్ ◆ శౌర్యంబుతో డాగఁ బో
త్రివివై దైత్యవరేణ్యునిం దునిమి నీ ◆ శృంగంబునన్ లేఁబం
టివలంతిం దమి నిల్పి వెల్గినయనం◆తా! యాదినారాయణా!

అనుజుం ద్రుంచిననిన్ను హేమకశిపుం ◆ డాలంబులోఁ ద్రుంపఁ ద
త్తనయున్ విష్ణువు నిందుఁ జూపుమని, బా◆ధల్ వెట్టి కై సాచి వే
సినఁ దోడ్తోడనఁ గంబము న్వెడలి తౌ ◆ శ్రీనారసింహాకృతిన్
దనుజుం బట్టి హతం బొనర్ప శ్రితనా◆థా! యాదినారాయణా!

బలి, ముల్లోకము లేల వామనుఁడవై ♦ పాకారిబన్నంబులం
దొలఁగం ద్రోసి, రమాఢ్యుఁ జేయుటకునై ♦ భూతాఘుఁడై నట్టితే
ద్బలిచేఁ గొన్న పదత్రయావనిని స♦ర్వవ్యాపివై నాకముల్
బలిమి న్వజ్రికి నిచ్చినాడవుగద♦న్నా యాదినారాయణా! ౧౫

మఱియున్ భార్గవరామమూర్తివగుచున్ ♦ మాత్సర్యసంపూర్ణభూ
వరుల న్నిరువదియొక్కమాఱు నెదిరిం♦పం బోరి ఖండించి త
ద్వరరక్తంబునఁ బైతృమేధ మనువాం♦దం జల్పి వేవేగ నీ
ధరణిం గశ్యపమౌని కిచ్చితివిగా♦దా? యాదినారాయణా!

ఇనవంశంబునఁ బుట్టి, దాశరథివై ♦ యేపార భూపుత్రి ల
క్ష్మణుఁడుం దోడుగ దండకాటవిఁ జరిం♦పన్ రావణుం డద్ధరా
తనయం గైకొనిపోవ, వానరులతో ♦ దండెత్తి కీశాధిపుం
డనిఁ దోఁడై చన వానిఁ ద్రుంపవె రమే♦శా! యాదినారాయణా!

ధరపై దైత్యులు రాజచిహ్నములచే♦తం బుట్టి భూభారులై
చరియింప న్యదువంశవార్ధి శశివై ♦ జన్మించి తద్భారముల్
వరుసం దీర్చి యుధిష్ఠిరుం బృథివిఁ గా♦వన్ రాజుఁగాఁ జేసితో
పరమోత్సాహతఁ గృష్ణనామమున దే♦వా! యాదినారాయణా!

సురముఖ్యుల్ నుతియింప, దానవులు సంక్షో♦భింపఁ, దత్పత్నులన్
సురతక్రీడకు దేవ బుద్ధతనువు ♦ న్సొంపారఁగాఁ దాల్చి; శం
కరుఁడున్ దైత్యపురత్రయంబు హతముల్ ♦ గావింపుచోఁ దోడుగా
శరమై యొప్పవె పార్వతీశునకు నీ♦శా! యాదినారాయణా! ౧౯

కలికాలాంతమునందు మానవులు దు♦ష్కర్మాభిలాషన్ దురా
శలచే సంకరవర్ణులై తిరుగ నీ ♦ శక్తిప్రభావంబుచే
బలువైనట్టి తురంగ మెక్కి ఖలులన్ ♦ భంజించి నీకల్కిరూ
పలరన్ దీనులఁ గావఁ జూపెదు గద♦య్యా యాదినారాయణా!

పరుల న్వేడుట యొక్కదానికె కదా ♦ పద్మాక్ష! మీపాదప
ద్మరతిం జెందిననిందునందు సుఖముల్♦ తా నందు నారెంటిలోఁ
బరసౌఖ్యంబును మాని ద్రవ్యమునకై ♦ బద్ధానురాగంబుతో
నరుగంజూతురు నంత మొందువరక♦య్యా! యాదినారాయణా!

వసుదేవాత్మజుసత్కథల్ దలఁప కై ♦ వ్యాఁడైన నేమన్ననుం
బసలే దంచుఁ దలంచి ప్రేలుచును ద్ర♦వ్యం బద్ధి నార్జించి, దు
ర్వ్యసనుండై కడుదుష్టకార్యములనే ♦ యత్నించుచున్నట్టివాఁ
డిసుమంతైన సుఖంబుఁ గానఁడిలఁ దం♦డ్రీ! యాదినారాయణా!

సిరు లెల్లం దన కున్నవాఁడు నినుఁ దా ♦ సేవించుటే లేదుగా,
కరయుం గొల్చినయట్టిమానవుఁడు ము♦న్నర్థంబు గామంబును
స్థిరతం జెందఁ గుటుంబవృద్ధికొఱకై ♦ సేవించునే కాని నీ
చరణాబ్జంబులు ముక్తికై గొలువఁడీ♦శా! యాదినారాయణా!

ఉదయం బాదిగ, నస్తమించువరకీ ♦ యుర్వీజనుల్ పుత్రసం
పదమైఁ దేలుచు, రాత్రికాలమున దం♦పత్యాత్మసౌఖ్యంబుతో
నిదురం జెందుటె కాని యాయువు వృథా♦నిర్మూలమైపోవ నీ
పదముం బొందెడుమార్గ మారయరు దే♦వా! యాదినారాయణా!

అడరా, నిన్నొకసారిదీనుఁ డగువాఁ ♦ డాశించి తాఁ బిల్వఁ గా
చెదనంచుం ధరియించినట్టిబిరు దే ♦ చెంతం బడం ద్రోచితో
పదిలంబుం బొనరించితో మఱచితో ♦ పల్మారు ప్రార్థించు నన్
మదిలో నైనం దలంపవేల? రఘురా♦మా! యాదినారాయణా!

పాకారిప్రముఖాభివందిత! గజ♦ప్రాణావనోత్సాహ త్రై!
లోకారాధ్యుఁడ వంచు నెమ్మదుల నా♦లోకించి మౌనీంద్రు లే
పోకల్ బోక సత్సంగవాక్యములచేఁ ♦ బుణ్యాత్ము లై రట్టిని
న్నేకం బైనమనంబునం దలతుఁ దం♦డ్రి! యాదినారాయణా!

విరసోక్తుల్ విడి, నీదుసత్కథలచే ♦ విన్నాణియై, దీనులన్
సరసత్వంబునఁ జూచుచున్, సములతో ♦ సాంగత్య మాధిక్యులం
గర మొప్పంగని మ్రొక్కులిడుచున్ ♦ గంజాక్ష యీరీతి నే
నరుఁ డుర్విన్ జనునాతఁడే సుజనుఁ డ♦న్నా! యాదినారాయణా!

పురుహూతుం డసురేంద్రుతోఁ డ, బలిమిం♦బోరాడ నయ్యింద్రునిం
గరితో మ్రింగిన వృత్రుగర్భమును వే♦గం జించి తా బైటికిన్
వర "నారాయణమంత్రరాజ" మహిమ♦స్వచ్చెంగదా? యేరికిన్
హరినామస్మరణంబు శత్రువిజయం ♦ బౌ నాదినారాయణా!

ఏలాగంటి దురాత్ము నేని భరియిం♦తే నార్యదుర్మంత్రిదు-
శ్శీలుండై యనృతంబులాడుమనుజుం ♦ జేపట్టి మోవంగ నే
జాలం జాల నటించుఁ దొల్లి ధరణీ♦చంద్రాస్య వాణీశుతో
నోలిం బల్కిన దుష్టులం దునిమితో♦హో యాదినారాయణా!

నను రక్షించుట నీదె భారమయిన ♦ న్నాతల్లి శ్రీదేవితో
మనకుఁ భృత్యుఁడువీఁడు, కాచుటకునఁ న్నామ్న్యుండు కాఁడా?యి వే
మని యన్నో విరళంబుగాఁ దెలిసి, న ♦ న్మన్నింపవే యా ర్తర
క్షణాకు న్మేటరి వైనసీశుఁ దగవే ♦ కా? యాదినారాయణా !

సురవైరుల్ భువి రాజులై ధరణికిఁ ♦ శోకంబు వాటింపఁ, ద
ద్భరముం దీర్చుట కబ్జగర్భుఁడు నినుం ♦ బ్రార్థింప, నీభూమియం
దరుదందఁ జనియించి దుష్టహరణం ♦ బౌదార సచ్చేయుదు
స్తరకార్యంబులు కొన్ని తెల్పెద నసం ♦ తా! యాదినారాయణా!

కనుదమ్ముల్ తెరువంగలేని నెలలో ♦ గంసుండు తా బాలఘా
తినియైన పూతన ని ♦ న్నణంచుటకు నుద్దేశించి పంపింపఁగాఁ
బనిగా వచ్చినయట్టిదాని విసఁపుం ♦ బాల్ ద్రావి యమ్మిత్రికిం
బెనుపౌ బుత్రిగ నంపినట్టి నలసా ♦ మీ! యాదినారాయణా !

ఒకనాఁ డాశకటాసురుండు మనమం ♦ దూహించి నిన్నొంపఁగాఁ,
బ్రకటంబైన తృతీయమాసమున నీ ♦ పైఁ రాఁగఁ బాదంబునఁ
వికలంబై చెడునట్లు తన్ని యతఁ డుఁర్విం గూలి వేవేగ లే
ఫక ప్రాణంబులు వాయఁ జేయ వె? మహీ ♦ పా! యాదినారాయణా !

వెలనొప్ప న్నిను నొక్కయేటను దృణా ♦ వర్తుండు వే మింటికిం
బలిమిం బె న్నుడిగాడ్పుచాడ్పునను లే ♦ వ న్వానికంఠంబు నీ
బలుహ స్తంబులఁ బట్టి క్రిందఁబడఁ గూ ♦ ల్పం బ్రాణముల్ వాసియా
యిలపై నాతఁడుగొండవోలె పడఁగా ♦ దే యాదినారాయణా!

మను దిన్నాఁ డని నిన్ను సోదరసఖుల్ ◆ మర్దింప మీతల్లికిం
గనుపింపంగ యశోదతో, వదన మా◆ఘ్రాణించి దండింపవే
యనిబ్రహ్మాండమునోరఁజూపఁగని, య◆త్యాశ్చర్యముంబొందినీ
ఘనమాయన్నుతుఁడంచు నెంచెఁగరిర◆క్షా! యాదినారాయణా!

పాలు న్వెన్నయుఁ దిన్నవాఁడవని లే◆ బ్రాయంబునం దల్లి నీ౯
గేలం బట్టిన ఱోలఁ గట్టిన గడుం ◆ గేడింప కాయమ్మ, నా
ఱోలు౯ రెండగుమద్దిచెట్లు నడఁగాఁ◆ద్రోయించనై పెక్కుచం
దాలం బత్తిని ముత్తి నిచ్చితివి కా◆దా! యాదినారాయణా!

వనమధ్యంబున గోపబాలకులతో ◆ వత్సంబుల న్మేపునీ
ఘనతం గొక్కరరక్కసుండు మదిలోఁ ◆ గన్గొక మ్రింగంగ ది
గ్గనఁ గొంతుం బిగియింప, వాఁడవలఁ గ్ర◆క్కం దాడలం బట్టిచీ
ల్చిన నాతం డొడలు న్విడండె గుణరాశీ◆ యాదినారాయణా!

కాళిందీజలసక్తతప్తవిషము౯ ◆ ఖండింపఁ దద్వాసియా
కాళింగుం బిగఁబట్టి వానిపడగల్ ◆ కాళ్ళ౯ జెడ౯ మట్టి యా
కాళిందీనదిఁ బాపి తజ్జలము స◆క్యం బ్రాణిసంఘంబులు౯
బాళిం గ్రోలఁగఁ జేయవయ్యా? మృదుభా◆వా! యాదినారాయణా!

గోపస్త్రీజనసంఘ మాయమునలోఁ ◆ గోకల్ విసర్జించి నీ
ప్రాపుం గోరుచు, వారికేళి విహరిం◆పక౯ వారిచేలంబులం
దాపుం జేరి హరింప శీతజలబా◆ధం జిక్కి పెన్సిగ్గులం
దీపింప న్నిను వేడఁ జీర లిడలే◆దే? యాదినారాయణా!౯

తనకై చేయు సుపక్రమించుమఖముం ♦ దప్పించినా వంచు హె
చ్చినకోపంబున గోపబృందములపైఁ ♦ జీకాకుగా రాలవా
నను వర్షించిన యింద్రుగర్వ మణపం ♦ దర్పించి గోవర్ధనం
బను శైలంబును గేల నెత్తితిగద♦య్యా యాదినారాయణా!

కాంతారంబున గోపబాలకులతోఁ ♦ గాసారతీరంబునన్
వింతల్ గంతుల బంతిచల్దిఁగొను ని♦న్వీక్షించి వాగ్జాని, వి
భ్రాంతిం బిల్లల దూడలం గుహను డా♦ప న్వత్సరం, బట్టె నీ
వంతం దద్ఘనరూపముల్ గొనితి కా♦దా? యాదినారాయణా!

మురళీగానముచేత గోపసతుల ♦ న్మోహంబు నొందింప స
త్వరులై నీకడఁ జేరువారిఁ గని సం♦భావించి వా రెంద ఱం
దఱుగా నీ వయి రాసకేళి నిరవాం♦కం దీర్చి సంచారముల్
వరుసం జల్పవె యేకరాత్రిమున దే♦వా! యాదినారాయణా!

నరకుం డుగ్రత నింద్రపట్టణము న♦న్యాయంబుగా నాక్రమిం
ప రయం బార బలారి దీనదశ నిన్ ♦ బ్రార్థింపఁ బ్రాగ్జ్యోతిషం
పుర మొంపం జని సత్యతోడ నసురున్ ♦ హింసించి తత్పట్టనం
భేరుదారం బలవైరి కిచ్చితిగద♦య్యా? యాదినారాయణా!

కదనం బందుమహీసుతుం దునుమ, త♦త్కారాగృహాలోపితలా
పదియార్వేలగురాచకన్నియలు ని♦న్భావించ వా రందఱన్
విదితం బొప్ప నవానురాగముల వే♦ర్వేర న్వివాహోదినం
పదలం దేల్చిన పుణ్యమూర్తి పరధా♦మా! యాదినారాయణా!

అలరన్ ధర్మసుతుండు సేయుమఖమం♦దగ్రంపుదాంబూల ము
జ్జ్వలరీతి న్దగు నీకునిచ్చిన, సహిం♦పన్ లేక చేదీశుఁ డీ
ర్ష్యలసద్దూషణ సేయ వానిశిరముం♦జక్రాహతిం ద్రుంచి భూ
తలమందుం బడునట్లుచేసితివి కా♦దా? యాదినారాయణా! ౨౫

యవనుం డేపున నిన్ను నొంప మదిలో♦యత్నించి ఘోరాటవిం
జవనత్వంబులు సూపి వెంట దవులన్♦శైలాంతరక్షోణికై
యవలీలం గొనిపోయి వాని నటము♦స్నంతంబు గావింపవే
యవనీనాథునికంటిమంట, ఖగవా♦హా! యాదినారాయణా!

కురుభూమీశుఁడు ద్రౌపదిం బలిమిచేఁ♦గోకల్ తదీయేశులం
గనుఁ జూడఁగ సభలోపల స్వయంబు♦నం గృష్ణ! కృష్ణా! గదా
ధర! రక్షాపర! యంచుఁ జిత్తమున సి♦గ్గున్ వ్యాసంబుఁ గావింప నా
దరముం జూపుచుఁ జేలలిచ్చితివి కా♦దా? యాదినారాయణా!

నావిం జెల్లెలు దీని నంటఁ దోసఁగుల్♦ప్రాపించు నాపైఁ గోలల్
బావిం గూలుదునంచు నించుకయినం♦బాటింప కాద్రోవదన్
ద్రోవం గైకొని సైంధవుండరుగఁ గం♦టుం దీర్ప రే భీముఁ డా
పై విన్వచ్చుఁడుగూడ నీదుకృప దే♦వా! యాదినారాయణా!

కురుపాండుక్షితిరాజవంశజు లతి♦క్రోధంబునన్ భూమికై
దురముం జేయఁగఁ గూర్చి పార్థునకుఁ జే♦దోఁ ద్వైధరాభారమున్
వరుసం దీర్పఁ దలంచి వారిపడఁతుల్♦వాపోవ భూనాథులన్
నరుమూలంబున సంహారించితిగద♦న్నా! యాదినారాయణా!

అల భీముండుఁ గిరీటి నీవు ముని వి♦ప్రాకారముల్ దాల్చి క
క్కులతో నేగి జరాసుతుం గదనభి♦క్షు న్వేడ మీమువ్వురన్
గలయంజూచి మరుత్సుతుం బిలువ సం♦గ్రామంబునన్ భీముచే
బలిమి న్వాని వధింపఁ జేసితి కా♦వా! యాదినారాయణా!

వరపాండుక్షితినాథువంశమును స♦ర్వాంశంబు గావింప ను
త్తరగర్భస్థునిపైని ద్రోణిసుతుచే♦తం బన్ను బాణాగ్ని దు
ర్భరమై తాఁ బ్రతిగర్భరక్షణముకు నీ ♦ వార్థింపఁ జక్రంబుచే
శరవహ్నిం దొలఁగింపవే సుజనర♦క్షా! యాదినారాయణా!

గతజన్మంబులఁ జేయుపాపములు నా♦శక్షించి యీదేహికిన్
సతమై రోగదరిద్రపీడలను ని♦స్సందేహమార్గంబునన్
వెతలం బెట్టఁగఁ బెక్కురూపములచే♦ విశ్వంభరుండంచు నిన్
మతిలోఁ దల్ప కొకప్పు హారిగతి యే♦మా నాదినారాయణా!

తనదానంబు తనూజతో సమముగాఁ ♦ ద స్గన్నతం డాసఁ జే
సిన దానం బనుజాతతోడ సరిగాఁ ♦ జిత్తంబులో నెంచి, కెం
టిసి క్రిమిగంగఁ దలంచువాఁడిరువురం♦దే పాఱఁగాఁ గూడువాఁ
డని పెద్దల్ పచియింతు రట్టిఁ డిఁక నే♦మా నాదినారాయణా!

ఆపత్కాలమునందు నేనరుఁడు ని ♦ న్నాశించునో వానికిం
దాపై కాచెద నంచుఁ గంకణము చే♦తం గట్టితౌ యింక నా
లోపాలోపము లెన్నకే కరుణ నాలో♦కించి రక్షింపు నీ
ప్రాపుం గోరితినంటి భానుకులదీ♦పా! యాదినారాయణా!

వర"నారాయణమంత్రరాజము"మహత్త్వంబెన్న శేషాహికిం
దరమే? శాత్రవనాశకంబు సిరికాధారంబు, దోషార్తిని
స్తరణంబుల్, ఖలజన్మనాశకము, మోక్షస్థానభూతంబు నీ
ధరలో నెంతటివారికైన క్షితినాథా! యాదినారాయణా!

ధాత న్నాభిని బాదపద్మమున దోయ్యంగంగ న్మది న్మన్మథుల్
శ్రీతాంశుల్ ముద మొందఁ గాంచిన రమాచిత్తేశ! నీసన్నిధిన్
బ్రీతిం జేరఁగఁగోరునన్ను నికనేరీతిం దగం గాంచి ప్ర
ఖ్యాతిం జెందఁగఁ బ్రోచెదో తెలియుమయ్యా యాదినారాయణా!

ధనమార్జించి కుటుంబపోషణకునై తా జేరు దీనావళిన్
గనకే మేటిగృహస్థు నంచు మదిలో గర్వించి యభ్యాగతుల్
దనయింటం గల నీరు నన్న మిడకే ధట్టించి లేదంచుఁ బో
మ్మనుదుష్టాత్ముఁడు నెట్టిదుర్గతికిఁ బోనో యాదినారాయణా!

తరుషండంబున నగ్ని నిల్చినటు లంతర్యామివై యున్నని
న్నరయంజాలక లోహదారుశిలలం దాసక్తి గల్పించి యా
తురులై బాధల నొందకుండుటకు నెంతో భక్తిసంయుక్తి జా
తరలం జేసెద రెంతో మూఢతను గాదా? యాదినారాయణా!

తన కింద్రత్వము గల్గుచో నహుషుఁ డింద్రాణిన్ రతింగోరి తా
చను వేళన్ శిబికంబు మోయు మునులన్ శౌర్యంబుతో సర్పస
ర్పనుచుం బల్కిన వారు శాప మిడ సర్పాకారముం జెంది పా
వనిచే శాపము బాపుకోడె? యిది త్రోవా? యాదినారాయణా!

వనజాతేక్షణ! భక్తరక్షణ! మనో♦వాక్కాయకర్మంబులన్
మును దాఁ జేసిన పాపపుణ్యముల నే♦ర్పు న్మీర నీ కీయఁగ
ల్గినసుజ్ఞాని మదే యటంచును మును♦ ల్కున్నాఁడరే యట్టివాఁ
డనువొందం దవపాదముం గనకపో♦నా? యాదినారాయణా!

నీపాదాంబుజసేవఁ జేయుకరముల్, ♦ నీనామసంకీర్తనల్
వాపోవంగలవాక్కు, నీదుకథలన్ ♦ బట్టియుఁ జాల్ వీను, ల
ల్లోపారన్నినుజూచునాడ్కులును, నీ♦కే మ్రొక్కుశీర్షంబునున్
నీపై నుండెడుచిత్త మీయఁగదె తం♦డ్రీ! యాదినారాయణా!

ధనముం బుత్రకళత్రమిత్రగృహసం♦తానంబుఁ దాఁ గల్గి యీ
తనువుం బాసిన దేహి తత్ఫలము నొం♦దక వేరు నెమ్మేను గ్ర
క్కొని తత్కర్మఫలంబునుం గుడువఁడే♦త్క్షోణీధ్రముల్ పైకిఁ బ్రా
కిన, భూమింజొరఁ బాఱినం బ్రణుత యో♦గి! యాదినారాయణా!

ధనమా దుష్టులకిచ్చి, సాధుతతికిన్ ♦ దారిద్ర్యముంగూర్చి త
ద్ధనగర్వాంధుల సాధులోకములు శ్ర♦ద్ధం బొట్టకై కొల్వఁ జే
సిననీనేరుపు నెంచిచూడ, సిరిచేఁ ♦ జెల్వొంద నిన్ గొల్వ రం
చని యేమో? తెలియంగఁ జాల, జగదీ♦శా? యాదినారాయణా!

మతి నెల్లప్పుడు నీపదత్రయముచే ♦ నాగ్నంబు నొందించి స
న్మతి నిన్నుం దలపోయనేరక మదో♦న్మత్తుండనై యుంటి నీ
యతసీపుష్పసమానమూర్తిపయి సం♦త్యాసక్తిఁ బుట్టించి స
ద్గతినిం జూపఁగదయ్యసూరిజనమో♦దా? యాదినారాయణా·

తరువుల్ పూచినపూత, కాయలగు, త♦థ్యం, బాసుమంబెన్ననీ
చరణాబ్జంబులు సోకి దానులకు దో♦స్సారంబులౌ ఘోటకాం
బరరత్నంబులు, ధాన్యముల్, ధనములుం, ♦ బ్రాపించుటే కాకను
స్థిరమోక్షంబను సత్పదం బొనఁగుఁగా♦ దే! యాదినారాయణా!

తనువం దూపిరియుండునంతకును గ♦ ర్తవ్యంబు నీనామచిం
తన, దాని న్విడి యన్యదైవములగా♦థల్ వేనవేల్ బల్కు నీ
మనుజుల్ చక్కఁటి మాని వేము భుజియిం♦పం జూచిన ట్లౌగదే
సనకాదిస్తుత, కౌస్తుభాదిమణిభూషా! యాదినారాయణా!

ఒకదీపంబున నందుతేజ మది వే♦ ఱొక్కొక్కదీపంబునన్
బ్రకటంబై కనపించి వెల్గుక్రియ, నీ♦ బ్రహ్మాండమందెల్ల నీ
యొకరూపంబె యనేకరూపములుగా♦ నుత్పత్తినిన్ సంస్థితిన్
వికలంబుం గలిగించుచుండునది నీ♦వే యాదినారాయణా!

అలఁతుల్ ఖాదనమేహనాద్యఖిలకా♦ర్యాసక్తు, లవ్యక్తదు
ష్ఫలనంరంభులు రోగపీడితులు దు♦ర్వ్యాపారులు న్మందబు
ద్ధులు నల్పాయువు లన్యదైవరతచి♦త్తుల్ క్రోధవిభ్రాంతులీ
కలిమాయాజను లెన్న భక్తజనర♦క్షా! యాదినారాయణా!

పరముం గోరక దేహమే స్థిరముగన్ ♦ భావించి యద్దానిచే
స్థిరభక్తిం జరియింపఁజాలనిమదో♦ ద్రేకుండు జీవన్మృతుం;
డరయంగా నిజదేహమేని నొరులం ♦ దర్పించువాఁ డీభువిం
బరికింప న్మృతజీవుఁడండ్రుగద, దే♦వా! యాదినారాయణా!

శ్రీ కౌండిన్యమునీంద్రగోత్రభవుఁ డర్థి దేవభాషాంధ్రభా
షాకావ్యామృతపానలాలసుఁ డిడెన్ శార్దూలమత్తేభవృ
త్తాకారోజ్జ్వలసూనమాలికను, నమ్మక్కాంబికానారసిం
హాకాంక్షోద్భవ శేషయాహ్వయుడు కొమ్మా యాదినారాయణా!

కలికాలాబ్దము లైదువేలు గడువం గా నేఁడుసంవత్సరం
బులు నిండంగఁ బరాభవాహ్వయమునం బొల్పారుని కాలమం,
దలర నీశతకంబు "ద్రోణపురమం" దార్యుల్ ప్రమోదంబునం
బలుకం, గేవలభక్తిఁ గూర్చితిని కొమ్మా! యాదినారాయణా!

సమాప్తము.